క్లుప్తంగా

వరి విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలు అందజేస్తున్న వైస్ ఎంపీపీ ఈశ్వరరావు

వేపాడ: మండలంలోని ఆకులసీతంపేటలో రైతులకు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాయితీపై వరి విత్తనాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులను గ్రామాల్లోనే అందిస్తోందన్నారు. మాజీ ఎంపీటీసీ దుల్ల వెంకటరమణ పాల్గొన్నారు.

వీఆర్‌ఏ కుటుంబానికి సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ అప్పారావు

గంట్యాడ: మండలంలోని మదనాపురం వీఆర్‌ఏ బి.వెంకటరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి మండల వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు శనివారం ఆర్థిక సాయం చేశారు. సర్పంచ్ జాగరపు అప్పారావు చేతుల మీదుగా రూ. 20 వేల నగదు అందజేశారు.

కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు



విత్తన దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఏడీఏ విజయ

గంట్యాడ: కల్తీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తప్పవని కొత్తవలస ఏడీఏ విజయ హెచ్చరించారు. మండలంలోని కొండతామరపల్లి, బుడతానపల్లి, కొరారుబిల్లి జంక్షన్‌లోని విత్తన దుకాణాల్లో వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులు శనివారం సంయుక్తంగా తనిఖీలు చేశారు. రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు. ధరల పట్టిక వివరాలు రైతులకు కనిపించే విధంగా దుకాణాల వద్ద ఏర్పాటు చేయాలని దుకాణాల యజమానులకు సూచించారు. ఏఓ శ్యామ్‌కుమార్ , కానిస్టేబుల్ గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుకు దరఖాస్తులాహ్వానం

వేపాడ: మండలంలోని ఆకులసీతంపేట గ్రామపంచాయితీలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంపీడీఓ బి.ఎస్.ఎన్.కె.పట్నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టు బీసీ-డికి (పురుషుడు) కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులు 4వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5న దరఖాస్తుల పరిశీలన, 6న ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన వ్యక్తికి నియమాకపు ఉత్తర్వులు అందిస్తామని తెలిపారు.

థింసా నృత్యంలో ద్వితీయ స్థానం



నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధుల ద్వారా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

శృంగవరపుకోట : కేంద్ర యువజన సర్వీసుల, క్రీడా మంత్రిత్వ శాఖ పరిధిలోని నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విజయనగరం ఎం.ఆర్ ఎడ్యుకేషన్ కళాశాల వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సంప్రదాయ థింసా నృత్యం మరోమారు గెలిచింది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అనే అంశాన్ని ఆధారంగా నిర్వహించిన సంప్రదాయ నృత్య ప్రదర్శనలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల థింసా నృత్య ప్రదర్శన ద్వితీయ బహుమతి సాధించింది. నిర్వాహకులు నాట్య బృందానికి రూ.2500 నగదు పారితోషికం ఇచ్చారని ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు చెప్పారు.

అందరికీ పథకాలు, సేవలు అందడమే లక్ష్యం



జామి: విజినిగిరిలో వివాహ రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ సరయు

జామి: సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందడమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రారంభించారని జెడ్పీటీసీ గొర్లె సరయు అన్నారు. మండలంలో విజినిగిరి,తాండ్రంగి గ్రామాల్లో శనివారం' జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. విజినిగిరిలో సుమారు 350, తాండ్రంగిలో 111 వివిధ ధ్రువపత్రాలను ప్రజలకు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ శీర చందు నాయుడు, ఎంపీడీఓ ఎం.సతీష్, తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, డీటీ సునీత, ఈఓపీఆర్డీ శ్రీదేవి, విజినిగిరి, తానవరం ,తాండ్రంగి సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఉచిత సేవలే లక్ష్యంగా 'జగనన్న సురక్ష'

- గ్రామాల్లో ప్రారంభమైన 'జగనన్న సురక్ష' కార్యక్రమం
- ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- విద్యార్థులు, ప్రజలకు పలు ధ్రువపత్రాలు అందజేత



చీపురుపల్లిరూరల్(గరివిడి): విద్యార్థికి ధ్రువపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం/ చీపురుపల్లి/ చీపురుపల్లిరూరల్(గరివిడి): ప్రజలకు ప్రభుత్వసేవలు మరింత చేరువ చేయడం, వారి సమస్యలు పరిష్కరించడం, పథకాలు మంజూరుతో పాటు వారికి అవసరమైన ధ్రువపత్రాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మెరకముడిదాం మండలంలోని భైరీపురం, బుధరాయవలస, చీపురుపల్లి మండలంలోని రామలింగాపురం, గరివిడి మండలంలోని కాపుశంబాం, చుక్కవలస సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో పలువురికి అవసరమైన ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలేవీ చేయలేనంతగా ప్రజలకు అనేక ప్రభుత్వ సేవలను ఉచితంగా గ్రామాల్లోనే సచివాలయాల ద్వారా అందిస్తున్నామన్నారు. ప్రజలకు అవసరమైన జనన, మరణ, ఆదాయ, కుల ధ్రువపత్రాలు వంటి 11 సేవలను 'జగనన్న సురక్ష' ద్వారా అందించనున్నామని తెలిపారు. అవినీతికి తావు లేకుండా, రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని దొంగ రాజకీయాలు చేసినా వారిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మెరకముడిదాం మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌రాజా ఎంపీడీఓ ఎం.రత్నం, తహసీల్దార్ విజయభాస్కర్, జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.వి.సూర్యనారాయణరాజు, వైస్ ఎంపీపీలు తలచుట్లహరిబాబు, కందుల పార్వతి, మెరకముడిదాం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.వి. రమణరాజు, తాడ్డి వేణు గోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్,బూర్లె నరేష్‌కుమార్, పప్పలకృష్ణమూర్తి, సర్పంచ్‌లు పప్పల విజయ, సారిక తమ్మినాయుడు, గరివిడి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లెంక సుశీల, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు, ఎంపీటీసీ టి.సంజీవరావు, ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జ్ పొన్నాడ కుమార్, వైస్ ఎంపీపీ అప్పలరాజు వర్మ, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.భాస్కరరావు, తహసీల్దార్ టి.గోవింద్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ధ్రువపత్రాలు...



బొండపల్లి: ఎం.కొత్తవలసలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ సురేష్‌బాబు

బొండపల్లి/ గంట్యాడ: ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలను, అర్హులకు పథకాలను వారి ఇంటి వద్దకే అందించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్సీ పి.సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు. బొండపల్లి మండలంలోని ఎం.కొత్తవలస,వెదురువాడ సచివాలయాల పరిధిలో, గంట్యాడ మండలంలోని రామవరం గ్రామంలో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజలకు పలు ధ్రువపత్రాలు అందజేశారు.బొండపల్లి ఎంపీపీ చల్లా చలం నాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్, తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్,ఎం.కొత్తవలస సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి పల్లి రఘు, గంట్యాడ ఎంపీపీ పీరుబండి హైమావతి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, మండల ప్రత్యేకాధికారి మురళీ కృష్ణ, తహసీల్దార్ స్వర్ణకుమార్ పాల్గొన్నారు.

అర్హులు అందరికీ పథకాలు అందాలి



శృంగవరపుకోట: గోపాలపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: అర్హులందరికీ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఈ లక్ష్య సాధన కోసం సీఎం జగన్ రూపొందించిన కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు చెప్పారు. కొట్టాం, గోపాలపల్లి గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా పరిపాలన



రావివలసలో ప్రజలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

చీపురుపల్లి: దేశ చరిత్రలోనే నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని రావివలసలో శనివారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ప్రజలు ధ్రువపత్రాల కోసం మండల కేంద్రాలకు తిరగాల్సిన పని లేకండా ఇంటి ముంగిటకే సంతృప్తి స్థాయిలో సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం అమల్లోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. కుల, ఆదాయ, మరణ, వివాహ, సాగు హక్కు, రేషన్‌కార్డు తదితర 11 అంశాల్లో ప్రజలకు అక్కడికక్కడే ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఆర్డీఓ ఎం.అప్పారావు, మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ డిప్యూటీ సీఈఓ కె.రాజ్‌కుమార్, తహసీల్దార్ ఎం.సురేష్, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, డీటీ సంతోష్, ఈఓపీఆర్డీ అన్నపూర్ణదేవి, నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సువ్వాడ అప్పలనాయుడు, పనస అప్పారావు, కొమ్ము చిరంజీవి, ఇప్పిలి రాము, పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవినీతి రహితంగా సేవలు, పథకాలు



దత్తిరాజేరు: ఎఫ్‌ఎంసీ ధ్రువపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్/ దత్తిరాజేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అవినీతి, లంచాలకు తావులేదని, ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు, పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. గజపతినగరం మండలం లోని గంగచోళ్లపెంట, దత్తిరాజేరు మండలంలోని కె.కృష్ణాపురం గ్రామాల్లో శనివారం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కె.కృష్ణాపురంలో ఫ్యామిలీ మెంబర్, కౌలు రైతు కార్డులు,కుల, ఆదాయ తదితర ధ్రువ పత్రాలను 250 మందికి పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు అధ్యక్షతన పంపిణీ చేశారు. గంగచోళ్ల పెంట గ్రామంలో 999 ఇళ్లు ఉండగా అందులో 855 ఇళ్ల సర్వే పూర్తి చేసి 920 ధ్రువప త్రాలు సిద్ధం చేస్తున్నామని తహసీల్దార్ అరుణ చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో తప్ప ఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో పథకాలు అందిస్తున్న ప్రభుత్వాలు లేవని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గజపతినగరం ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బూడి వెంకటరావు, గృహసారథుల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మండల సురేష్, ఎల్లాన త్రినాథ్, ఎంపీటీసీ పైడన్న, పి.ఎస్.ఆర్.పురం సర్పంచ్ కారునాయుడు, ఎంపీడీఓ కిశోర్‌కుమార్, దత్తిరాజేరు ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు ,జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, సర్పంచ్ కర్రి దుర్గమ్మ,తహసీల్దార్ గురుమూర్తి, ఈఓపీఆర్డీ వాణిశ్రీ పాల్గొన్నారు.

గడప దాటి వెళ్లాల్సిన పని లేదు



శృంగవరపుకోట: గోపాలపల్లిలో కౌలు రైతుకు కౌలుగుర్తింపు కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

శృంగవరపుకోట/ వేపాడ/కొత్తవలస / లక్కవరపుకోట: ప్రజాసమస్యలకు తక్షణం పరిష్కారం చూపించేందుకే 'జగనన్న సురక్ష ' కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అధికారులే ఇళ్ల వద్దకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని, ప్రజలు గడపదాటి కార్యాలయా లకు వెళ్లాల్సిన పని లేదని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు.ఎస్.కోట నియోజకవర్గ వ్యాప్తంగా 'జగనన్న సురక్ష' కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. ఎస్.కోట మండలం కొ ట్టాం, గోపాలపల్లి, వేపాడ మండలంలో బొద్దాం, పాటూరు, కొత్తవలస మండలంలోని వియ్యంపేట,వీరభద్రపురం, లక్కవరపుకోట మండలంలోని వీరభద్రపురం,కొట్యాడ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పలువురికి వివిధ ధ్రువపత్రాలు అందజేశారు.కొట్టాం, గోపాలపల్లిలో నిర్వహించిన కార్యక్రమాల్లో నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్ సర్పంచ్‌లు శానాపతి బాలసన్యాసమ్మ, ఆదారి మహేష్, ఎంపీటీసీలు చప్ప లక్ష్మి, మిడతాన సన్యాసప్పడు మండల ఉపాధ్యక్షుడు పినిశెట్టి వెంకటరమణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ శేషుబాబు, హెచ్ డీటీ భరత్, మోపాడ కుమార్, సర్పంచ్‌లు జుత్తాడ సూర్యారావు, కె.వెంకటరావు, శానాపతి చంద్రరావు, వేపాడ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, సర్పంచ్ ఎర్రా రామసత్యవతి, ఎంపీటీసీ పిల్లా లక్ష్మి , మండలప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ పటాన్నయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, కొత్తవలస తహసీల్దార్ శ్రీనివాసమిశ్ర, ఎంపీడీఓ వై.పద్మజ, ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను,జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, పీఏసీఎస్ చైర్మన్ గొరపల్లి శివ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, కొత్తవలస సర్పంచ్ ఎర్రారామస్వామి, లక్కవరపుకోట మండలంలో జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, తహసీల్దార్ జి.ఆదిబాబు, ఎంపీడీఓ జ్ఞానేశ్వరరావు, నాయకులు కొట్యాడ మహేష్,ఎర్రా శ్రీనివాసరావు, జగన్ పాల్గొన్నారు.

రూ.12 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



పూజలు చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

చీపురుపల్లి: మండలంలోని పుర్రేయవలసలో రూ.12 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శనివారం పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ శ్మశానవాటికకు రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు నిధులతో రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తన ఎంపీ ల్యాడ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారని, మండల పరిషత్ నుంచి రూ.2 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, అధికార్ల శ్రీనుబాబు, కంది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ వారి మాయమాటలు నమ్మవద్దు



మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి

లక్కవరపుకోట : ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు మళ్లీ మాయమాటలు చెప్పుకుంటూ, బూటకపు హామీలు ఇస్తూ గ్రామాల్లోకి వస్తారని, వారిని నమ్మవద్దని ప్రజలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సూచించారు.మండలంలోని రెల్లిగారమ్మపేట గ్రామంలో శనివారం' గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు పినిశెట్టి కిష్టప్పదొర ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పథకాల ద్వారా కలిగిన లబ్ధిని ప్రతీ కుంటుంబానికి వివరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామస్తులు తెలిపిన పలు సమస్యలను సచివాలయం సిబ్బందితో నమోదు చేయించి పరిష్కరించాలని ఆదేశించారు. జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, సర్పంచ్ పినిశెట్టి వరలక్ష్మి, వైస్ సర్పంచ్ డి.సత్యవతి, నాయకులు పినిశెట్టి నాయుడు, వానపల్లి చెల్లయ్య, తూర్పాటి శివాజీ, షేక్ మదీన,ఆదిరెడ్డి అర్జున,పెదిరెడ్ల వెంకటేష్,కొయ్యాన కృష్ణ,భూమిరెడ్డి స్వామినాయుడు,లెక్కల వీరబాబు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



ఎస్.కోట ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలతో వైద్యుల వేషధారణలో విద్యార్థులు



గజపతినగరంలో డాక్టర్‌ను సన్మానిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు

శృంగవరపుకోట: జాతీయ వైద్యుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని భవానీనగర్‌లో డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్‌ల వేషధారణతో వచ్చిన విద్యార్థులతో డాక్టర్ నీల ముచ్చటించారు.

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

గజపతినగరం: సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గజపతినగరంలో జాతీయ వైద్యుల దినోత్సవం శనివారం నిర్వహించారు. పలు ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రుల డాక్టర్‌లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు.స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శి రేవంత్, సభ్యులు అజయ్, ముల్లు తాతినాయుడు, రామునాయుడు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయసేకరణ



ప్రజాభిప్రాయసేకరణలో డీఆర్‌ఓ గణపతిరావు, ఈఈ సరిత

వేపాడ: సోంపురం పంచాయతీలో రోడ్డు మెటల్, బిల్డింగ్ స్టోన్ తవ్వకాలకు అనుమతులకు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయ ఈఈ సరిత, డీఆర్‌ఓ గణపతిరావు సమక్షంలో సోంపురంలో శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. డీఆర్‌ఓ మాట్లాడుతూ సర్వే నంబర్-7లో 2.97 హెక్టార్లలో రోడ్డుమెటల్, బిల్డింగ్ స్టోన్ తవ్వకాలకు మెస్సర్ పరమేశ్వరీ ఇండస్ట్రీస్, స్టోన్ క్రషర్‌కు సంబంధించి అనుమతులు మంజూరుపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియచేయాల్సిందిగా కోరా రు. గ్రామస్తులు మాట్లాడుతూ క్వారీ,క్రషర్‌లో స్థానికులకు ఉపాధి కల్పించాలని, దుమ్ము, ధూళి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు లోబడే క్వారీ, క్రషర్ నిర్వహిస్తామని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. భూగర్భగనులశాఖ విజిలెన్స్ అధికారులు, తహసీల్దార్ ప్రసన్నకుమార్, డీటీ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

వేపాడ: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు స్థానిక క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జోన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అయిదుగురు ఆర్మీ ఉద్యోగులను సన్మానించడంతో పాటు అన్నదాతలకు ఎరువులు, పదిమంది మహిళలకు చీరలు, ఆర్యవైశ్య పేద మహిళలకు నెలరోజులకు సరిపడే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పలుగ్రామాల్లో విశ్రాంత బెంచీలు ఏర్పాటు చేశారు.వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు కీర్తన, సీతా మహాలక్ష్మి,రీజనల్ చైర్‌పర్సన్ సుశీల, జోనల్ చైర్మన్ వి.సంపత్‌కుమార్, వేపాడ క్లబ్ అధ్యక్షుడు కె.కిశోర్ పాల్గొన్నారు.

తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు



తుంపర సేద్యం యూనిట్‌ను పరిశీలిస్తున్న ఏపీ ఎంఐసీ పీడీ లక్ష్మీనారాయణ

వేపాడ: బిందు, తుంపర సేద్యం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగుచేయవచ్చని ఏపీ ఎంఐసీ పీడీ, మండల ప్రత్యేక అధికారి పి.ఎస్.వి. లక్ష్మీనారాయణ అన్నారు. కుమ్మపల్లి గ్రామంలో రైతు చిన్నంనాయుడుకు ప్రభుత్వం రాయితీపై అందించిన తుంపర సేద్యం పరికరాల యూనిట్‌ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరు, నీటివసతి ఉన్న ప్రతీ రైతుకు ప్రభుత్వం రాయితీపై బిందు, తుంపర సేద్యం పరికరాలను అందిస్తోందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను, అందిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

సేవలతోనే గుర్తింపు



బదిలీపై వెళుతున్న పోలీస్ సిబ్బందిని సత్కరిస్తున్న సీఐ సంజీవరావు, ఎస్‌ఐ సన్యాసినాయుడు

చీపురుపల్లి: ఏ ఉద్యోగికైనా విధి నిర్వహణలో అందించిన సేవలే మంచి గుర్తింపు తీసుకువస్తాయని సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.సంజీవరావు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్లిన నలుగురు సిబ్బందికి ఎస్‌ఐ ఏ.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు సత్కార కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌సీ ఎస్.వి.ఆర్.మూర్తి, కానిస్టేబుళ్లు జి.శాంతారావు, టి.మల్లిబాబు, ఎం.రామారావు, ఎం.కుమారస్వామిని సన్మానించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా సేవే పరమావధిగా భావించాలన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

కొత్తవలస/ వేపాడ: నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా మంజూరైన ఇళ్లను జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాల్లో లబ్ధిదారులు త్వరగా పూర్తిచేయాలని అధికారులు సూచించారు. హౌసింగ్‌డేలో భాగంగా కొత్తవలస మండలం వీరభద్రపురం, వేపాడ మండలం బొద్దాం గ్రామంలో ఇళ్ల నిర్మాణాలను కొత్తవలస, వేపాడ మండలాల ప్రత్యేక అధికారులు వై.పాపారావు, పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు. వీరభద్రపురం లేఅవుట్‌లో మంజూరైన 120 ఇళ్లకు 63 మాత్రమే నిర్మాణాలు పూర్తి కాగామిగిలినవి త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుక, సిమెంట్ అందిస్తోందని, నిర్మాణ దశ ఆధారంగా బిల్లులు చెల్లిస్తోందని అధికారులు చెప్పారు. అవసరమైన వారికి ఐకేపీ ద్వారా రుణం పొందవచ్చని సూచించారు. ఎంపీడీఓలు వై.పద్మజ, బి.ఎస్.ఎన్.కె. పట్నాయక్, హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు, నాయకులు గేదెల త్రినాథమూర్తి తదితరులు పాల్గొన్నారు.